ప్రజాశక్తి
మంగళవారం 7 అక్టోబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

వైద్యుల రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు :ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. సోమవారం రిలే దీక్షా శిబిరం వద్దకు (ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) ఏపీ హంస సభ్యులు చేరుకొని డాక్టర్లు చేస్తున్న రిలే దీక్షలకు మద్దతు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ రిలే దీక్షలకు ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ సంఘీభావం తెలియజేస్తుందన్నారు. ఈ రిలే దీక్షలను ఉద్దేశించి ఎపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ అమరేంద్రనాథ్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాసులు ,జిల్లా ట్రెజరర్ డాక్టర్ రవీంద్ర, జేఏసీ నాయకులు డాక్టర్ సురేంద్ర ,డాక్టర్ శ్రావణి ఉన్నారు.

ఇలా అయితే ఎలా సిఎం సారూ..!

రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ అమల్లో కీలకమైన మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు పథకం విజయవంతంగా అమలు చేస్తుంది.. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా అందుకు అనుగుణంగా బస్సు సర్వీసులను పెంచకపోవడంతో ఉచిత బస్సులతో జనం లడాయి పడుతున్నారు. సకాలంలో బస్సులు అందుబాటులో ఉండడం లేదు..పురుషులు ఒకింత అసహనానికి గురవుతున్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రస్తుతం నెల్లూరు జిల్లా జనాభా 24,69,712 మంది ఉన్నారు. అందులో సుమారు 13 లక్షల మంది మహిళలున్నారు. ప్రస్తుతం నెల్లూరు రీజినల్‌లో మొత్తం 642 ఆర్‌టిసి బస్సులు నడుపుతోంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సులు కేవలం 454 బస్సు నడుస్తున్నాయి... ఉచిత బస్సులిచ్చి సర్వీసులు పెంచకుండా ఎలాగోల చావండి అన్నట్లు ప్రభుత్వ తీరుందనే విమర్శలున్నాయి.. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటి ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు ఉచితంగా అనుమతించనున్నారు. ఉచిత బస్సు సర్వీసు పేరు చెబితే పురుషులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సర్వీసులు పెంచాలని ప్రాధేయపడుతున్నారు..

- ◆ఉచిత బస్సు...బలే గిరాకీ
- ◆24.69 లక్షల జనాభా
- ◆కేవలం 642 ఆర్‌టిసి బస్సులు
- ◆13లక్షల మంది మహిళలు
- ◆454 ఉచిత బస్సులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలకు అమలు చేయడానికి వెనుకా ముందు చూడకుండా అమలు చేస్తుంది.. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించారు.. జీరో టికెట్‌తో మహిళల ప్రయాణం చేస్తున్నారు. జిల్లాలోని నెల్లూరు డిపో1, నెల్లూరు డిపో 2, కావలి, ఆత్మకూరు, కందుకూరు, కావలి, ఉదయగిరి, డిపోల పరిధిలో మొత్తం 642 బస్సులు నడుస్తున్నాయి. ఇందులో పల్లె వెలుగు బస్సులు 341, అల్ట్రా పల్లెవెలుగు 31, ఎక్స్‌ప్రెస్ 82 బస్సులు నడుపుతున్నారు.వీటిల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయొచ్చు. .మహిళలకు జీరో టికెట్‌ను కండక్టర్ ఇస్తారు. ఎంత మంది ప్రయాణం చేస్తున్నారు. లెక్కలు తేలుతాయి. ప్రస్తుతం ఆర్‌టిసి లెక్కల ప్రకారం 60 శాతం స్త్రీ శక్తి టికెట్స్ ఇస్తుండగా , కేవలం 40 శాతం మాత్రమే నగదు అందుతున్నట్లు సమాచారం. మూడు విభాగాల్లో టికెట్స్ ఇస్తున్నారు. 1. కండక్టర్‌కు చేతికి నగదు, 2 . స్త్రీ శక్తి, 3 పోలీసు వారంట్, ఇతర పాస్‌లు అమలు చేస్తున్నారు. గతంలో ఆర్‌టిసి వచ్చిన మూడు నెలల ఆదాయాన్ని లెక్కించి, కండక్టర్‌కు టార్గెట్ ఇచ్చి, అందులో 5 శాతం ఇన్‌సెంటీవ్ ఇచ్చేవారు.ఇప్పటికే జర్నలిస్టులు, స్వాతంత్ర సమరయోధులు, వికలాంగులు, ఇలా అనేక మంది రాయితీలతో ఆర్‌టిసి బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తోంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఆర్‌టిసికి ప్రభుత్వం బకాయి ఉంది. నాన్-స్టాప్ సర్వీసులు, ఇంటర్‌సిటీ బసుల్లో ప్రయాణం కుదరదు. తిరుపతి- నెల్లూరు, గూడూరు- నెల్లూరు, కావలి- నెల్లూరు, కావలి- కందుకూరు ఇలా అనేక ప్రాంతాలకు నాన్‌స్టాఫ్ సర్వీసులు నడుపుతున్నారు. ఇందులో ఉచితంకు అవకాశం లేదు. కాంట్రాక్ట్ క్యారేజ్, చార్టర్ట్ ప్యాకేజ్ టూర్లు చెల్లడం లేదు. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లెనర్, అన్ని ఏసి బస్సుల్లో ఉచితం వర్తించడం లేదు.

13 లక్షల మందికి 454 ఉచిత బస్సులు...!

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం ఓవైపు సంతోషం, మరో వైపు ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో ఒక వైపు జనాభా పెరుగుతుండగా, మరో వైపు ఆర్‌టిసి బస్సు సర్వీసులను తగ్గిస్తోంది. జనాభా నిష్పతి ప్రకారం బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తే ఇబ్బందులుండవు. ఆర్‌టిసి లెక్కల ప్రకారం 2863 మంది మహిళలకు ఒక బస్సు చొప్పున ఆర్‌టిసి నడుపుతోంది. గతంలో కంటే ఆర్‌టిసిలో ప్రయాణించే మహిళ శాతం పెరిగింది. 54 సీట్లు ఉన్న బస్సులో 100 మంది వరకు ప్రయాణిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూరగాయలు, బట్టలు, ఇతర వస్తువులకు పట్టణాలకు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. గతంలో బస్సు ఛార్జీలకు భయపడి స్థానికంగా పనులు చూసుకునే మహిళలు ఉచిత బస్సుతో ప్రయాణాలు పెరిగాయని తెలుస్తోంది. ఆర్‌టిసి సర్వీసులు పెంచకపోవడంతో పురుషుల తోపాటు, స్త్రీలకు సీట్లు దొరక్క అనేక ఇబ్బందులు పడుతున్నారు. గంటల కొద్ది ఆర్‌టిసి బస్సుల కోసం నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వం ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టింది తప్ప తద్వార వచ్చే ఇబ్బందులను పరిశీలిన చేయలేదనే విమర్శలు న్నాయి. ప్రయివేటు వాహనాల కోసం పురుషులు ఎక్కువ ఆధారపడుతున్నారు.కార్లలో ఉద్యోగాలకు వెళ్లే మహిళలు ఉచిత బస్సుల కోసం చూస్తున్నారు. ప్రభుత్వం కొత్త బస్సు సర్వీసులు తీసుకొచ్చి, ఇబ్బందులను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-నెల్లూరు :అర్జీదారులు సంతప్తిచెందేలా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్‌వో విజయకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.్ౖల కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పట్ల జాప్యం లేకుండా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. ఏ శాఖ పరిధిలో కూడా అర్జీలు పెండింగ్లో ఉండకూడదన్నారు. ప్రతిరోజూ తమ లాగిన్‌లలో అర్జీలను స్టేటస్ పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో..

'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల ఆదేశించారు. సోమవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 121 ఫిర్యాదులు స్వీకరించామన్నారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య, నగర డిఎస్‌పి సింధు ప్రియ , లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

నెల్లూరు కార్పొరేషన్ : రోడ్లను ఆక్రమిస్తూ దుకాణాల ఏర్పాటుకోసం నిర్మాణాలు చేపట్టొద్దని, నగరాభివద్ధిలో భాగంగా మార్జిన్ దాటిన నిర్మాణాలను తప్పనిసరిగా తొలగించి వేస్తామని కమిషనర్ వై.ఓ. నందన్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ వై.ఓ. నందన్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, సిటీ ప్లానర్ హిమబిందు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి ఉన్నారు.

ప్రధాన న్యాయమూర్తిపై దాడికి సిపిఎం ఖండన

ప్రజాశక్తి- నెల్లూరు : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై బిఆర్ గవాయ్‌పై దాడి చేయడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. మతోన్మాద మూకలు రాజ్యాంగం ప్రసాధించిన వాక్, సభా స్వాతంత్రాలకు ముప్పు తెస్తున్నాయన్నారు. రాజ్యాంగాన్ని పక్కన పెట్టి సనాతన ధర్మం పేరుతో భారతీయుల మధ్య కుల, చీలికలు మత విభేదాలు మరింత పెచ్చరిల్లేలా ఆసాంఘిక శక్తులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఈ దుష్ట ప్రయత్నాల్లో భాగమే దేశ చరిత్రలోనే ఎన్నడూ జరుగని అత్యంత అమానుషంగా దేశ రాజధాని నడిబొడ్డున, భారతీయులకు అత్యంత గౌరవనీయమైన సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరిగిందన్నారు. ప్రధాన ధర్మ మూర్తిపై బూటు విసరడం దారుణమన్నారు. ఇలాంటి చర్యలను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు.

'బుర్రా'ను కలిసిన రవీంద్రరెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు :వైసిపి రాష్ట్ర అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విడుదలైన పదవులకు సంబంధించి అనుబంధ విభాగాలలో జిల్లా గ్రీవెన్స్ సెల్ సెక్రెటరీగా అలుచూరి రవీంద్రారెడ్డి, ఉలవపాడు మండల కార్యనిర్వహణ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం తెల్లబత్తి కష్ణ ఆ పార్టీ ,కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను వైసిపి కార్యాలయంలో కలిశారు. తనకు అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రాజెక్టు సెక్టార్ లోనీ ఉప్పుచెరువు అంగన్‌వాడీ కేంద్రంలో సిడిపిఓ ఉషారాణి ఆదేశాల మేరకు సూపర్ వైజర్ షేక్ షకీలా బేగం పౌష్టికాహార మాసోత్సవాలు జరిపారు. పోషక విలువలు కలిగిన వివిధ రకాల ఆహార పదార్థాల వంటల ప్రదర్శనల ద్వారా తల్లులకు పోషకారం పై అవగాహన కలిగించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు సుశీల, నీలిమ, దివ్యా ,శ్రీదేవి, కరీమ, ధనలక్ష్మి, మెరమ్మ, కేశవ కుమారి, వరల్డ్ విజన్ స్టాఫ్ శ్రీదేవి పాల్గొన్నారు.

ఆర్‌ఒ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఆర్‌టిసి డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసులు సోమవారం ప్రారంభించారు. అన్నంగి వెంకటరత్నం జ్ఞాపకార్థం వారి కుమారుడు సావిటర్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నంగి వెంకట రమేష్ సహకారంతో ఆర్వో ప్లాంటును ఏర్పాటు చేసామని చెప్పారు. ఈ ప్లాంటును డీఎంతో పాటు రమేష్ మామ ఉమ్మడిశెట్టిసుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించారు. అసిస్టెంట్ మేనేజర్ శ్యాంప్రసాద్, టి ఐ 3 హనుమంతరావు, రిటైర్డ్ కండక్టర్ పద్మారావు, డిపో ఉద్యోగులు కస్తూరి రమేష్, మహేష్ ,సుబ్బారావు, సురేష్, కృష్ణ ఉన్నారు.

కోటయ్య మృతదేహం లభ్యం

ప్రజాశక్తి -నెల్లూరు :జొన్నవాడ బ్రిడ్జి పెన్నా నదిలో ఆదివారం గల్లంతైన కోటయ్య మతదేహం సోమవారం ఉదయం బయటపడింది. గజ ఈతగాళ్ల బయటికి తీశారు. పెన్నా నదిలో మునిగి చనిపోయిన. కోటయ్య, విశాల్ ఆలియాస్ నరసిం హారావు మృతదేహాలకు నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ లో పోస్టుమార్టం నిర్వహించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మృతదేహం వెలికితీత

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ నారాయణ

ప్రజాశక్తి - లింగసముద్రం : రాళ్లపాడు జలాశయం నీటిలో ఉన్న పురుషుడు మతదేహాన్ని సోమవారం ఉదయం బయటకు తీశారు. ఎస్ఐ నారాయణ తన సిబ్బందితో కలిసి ప్రాజెక్టు వద్దకు మనసులను ఏర్పాటు చేసి జలాశయం లోకి దించి మతదేహాన్ని బయటకు తీయించారు.మతుడు వయసు సుమారు 50 ఏళ్లు ఉంటాయని ఉంటుందని అంచనా వేశారు.మతుడు అర్ధనగ్నంగా ఉన్నాడు.నలుపు రంగు ప్యాంటు వేసుకొని గుండు చేయించుకొని ఉన్నాడు.గుర్తుతెలియని మతదేహంగా కేసు నమోదు చేసి మతదేహాన్ని కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ నారాయణ తెలిపారు. ఎవరైనా చంపి ప్రాజెక్టులో వేశారా? లేక తానే ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేయనున్నారు.

వేర్వేరు చోట్ల పిడుగుపాటుకు ఇద్దరు మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు

మృతుడు నాగరాజు(ఫైల్)

గుడ్లూరులోని ఎస్టీ కాలనీకి చెందిన దేవరకొండ నాగరాజు (29) అనే యువకుడు ఒంగోలు సమీపంలో సోమవారం వేకువజామున పిడుగు పాటుకు దుర్మరణం చెందాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు..ఒంగోలు దగ్గర బైపాస్ రోడ్డు పక్కన తన బాతులను చూసేందుకు ఆదివారం సాయంత్రం బయల్దేరాడు. బాతులు స్థావరం దగ్గరికి చేరుకున్న నాగరాజు అక్కడ నిర్మించుకున్న గుడిసెలో నిద్రించాడు. వేకువ జామున 3 గంటల సమయంలో మూత్ర విసర్జన కోసం గుడిసెలో నుంచి బయటికి రాగానే పిడుగు పడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.విషయం తెలుసుకున్న గుడ్లూరుకు చెందిన ఎరుకుల కాలనీకి చెందిన బంధువులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని కన్నీరు మున్నేరుగా విలపించారు. మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం నాగరాజు మృతదేహాన్ని గుడ్లూరుకు తీసుకొచ్చారు. మతుడికి భార్య విగ్నేశ్వరి, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.

కందుకూరులో ఒకరు మృతి..

కందుకూరు :కందుకూరు మండలం మాచవరం గిరిజన కాలనీకి చెందిన తలపల రామ్మూర్తి (58) సోమవారం పిడుగుపాటుకు గురై మరణించాడు. సోమవారం మధ్యాహ్నం ఉరుములతో కూడిన బారీ వర్షం కందుకూరు మండలంలో కురిసింది. తలపల రామ్మూర్తి గొర్రెలను మేపటానికి పొలానికి వెళ్ళాడు. హఠాత్తుగా ఉడుములు మెరుపులతో వర్షం పడింది. ఈ ఉరుములు దాటికి పిడుగులు పడడంతో గొర్రెలను మేపుతున్న గిరిజనుడైన రామ్మూర్తి అక్కడికక్కడే మరణించాడు. రామ్మూర్తి మరణించిన విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు మతదేహాన్ని మాచవరం ఎస్టి కాలనీలోని ఇంటికి తీసుకువచ్చారు. సోమ వారం మధ్యాహ్నం ఒక్క సారిగా మేఘా లు కమ్ముకొని భారీ వర్షం కురి సింది.వర్షం కురవడంతో పొలా లన్నీ నీటితో నిం డాయి. కందుకూరు పట్టణంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి.

కందుకూరులో మృతిచెందిన రామ్మూర్తి

కార్మిక సమస్యలపై సమరశీల పోరాటాలు : సిఐటియు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

ప్రజాశక్తి-కందుకూరు : సిఐటియు కందుకూరు పట్టణ మహాసభ దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరిగింది. ఈ మహాసభకు దాసరి రామ్మూర్తి అధ్యక్షత వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు దేశవ్యాప్తంగా సమరసిల పోరాటాలు జరుపుతుందన్నారు.ఈ క్రమంలో ఈనెల11, 12 తేదీల్లో టీపీ గూడూరులో నెల్లూరు జిల్లా సిఐటియు 12వ మహాసభలు జరుగుతున్నాయన్నారు.భవిష్యత్తు కర్తవ్యాలు నిర్ణయించుకోవడం జరుగుతుంది.కార్మిక వర్గం ఈ మహాసభలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక

సిఐటియు కందుకూరు పట్టణ నూతన కమిటీ ఎన్నిక జరిగింది అధ్యక్షులుగా జి రమేష్ ,కార్యదర్శి ఎస్కే సల్మా, కోశాధికారి శరత్ ,ఉపాధ్యక్షులు రహమతునిసా, వసుంధర, సహాయ కార్యదర్శులు ఏ శ్రీనివాసులు, మహేష్ ,కమిటీ సభ్యులు ఎస్కే అస్మా ,ఈశ్వర్ ,టీ ఆదాం, మస్తానమ్మ, కేశవ కుమారి, కష్ణవేణి, బి శ్రీను, సుధాకర్ ,కరిముస్నీసాని ఎన్నుకున్నారు.కందుకూరు సిఐటియు పట్టణ నాయకులు ఎస్ఎ గౌస్ ,డి ఎం రాయుడు, టి వెంకట్రావు పాల్గొన్నారు.

కందుకూరు పట్టణ సిఐటియు అధ్యక్ష,కార్యదర్శులు జి రమేష్, ఎస్‌కె సల్మా

'జిఎస్‌టి 2.0'పై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

డైరక్టర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు సోమవారం జిఎస్‌టిలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ ఆధ్వర్యంలో కామర్స్ డిపార్ట్‌మెంట్ నిర్వహించింది. తగ్గిన జిఎస్‌టితో పేద, మధ్యతరగతి, వ్యవసాయ, వ్యాపార, విద్యా, వైద్య రంగాల వారికి ఎంతగానో మేలు జరుగుతుందని, నూతనంగా అమల్లోకి వచ్చిన జీఎస్టీ పై సామాన్యులు అవ గాహన పెంచుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. విద్యార్థులందరికీ కరపత్రాలు పంపిణీ చేశారు. అందులో కామర్స్ డిపార్ట్‌మెంట్ ఇన్‌ఛార్జి డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు జిఎస్‌టి సంస్కరణ గురించి వివరించారు.వార్డు-2 నోడల్ ఆఫీసర్, కొండమ్మ,వార్డ్-2 సచివాలయం అడ్మిన్, బలరామి రెడ్డి మాట్లాడారు.

కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం సూపర్ జీఎస్టీ., సూపర్ సేవింగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి మాట్లాడుతూ, జిఎస్టి 2.0 లో విద్యారంగానకు సంబంధించి స్టేషనరీ, పలు వస్తువులు, యంత్రాలు, యంత్ర పరికరాలపై పన్ను ఉపశమనం కలిగిందన్నారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే. హజరత్తయ్య, వాణిజ్య శాస్త్రఅధ్యాపకులు చుండూరి బాబురావు,ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు ఎం. మాలకొండయ్య తదితరులు పాల్గొని జీఎస్టీ పై విద్యార్థులకు పరిపూర్ణంగా అవగాహన కల్పించారు.

ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని ఐటిడిఏ కార్యాలయం లో యానాదుల కోసం అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేయాలని, అదే విధంగా యానాదుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ యానాదుల సంక్షేమ సంఘం నాయకులు కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతిపత్రం అందజేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యాక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య ఆధ్వర్యంలో పలువురు కలిసి తమ సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి రమేష్, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష ఉన్నారు.

ప్రధాన న్యాయమూర్తిపై దాడి హేయం

ప్రజాశక్తి-కందుకూరు

భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడికి యత్నించిన వారిని శిక్షించాలని ఆఖిల భారత మాల సంఘాల జెఎసి గౌరవాధ్యక్షుడు పాలేటి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ ధర్మాసనం ముందు నిలబడి న్యాయస్థాన పవిత్రతకు భంగం కలిగే విధంగా ప్రవర్తిస్తూ నినాదాలు ఓ సనాతన గూండా లాయర్ వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తిపై బూటు విసరడం దారుణమన్నారు. ఇటువంటి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రజాస్వామ్య పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, అఖిలభారత మాల సంఘాల జేఏసీ గౌరవ అధ్యక్షులు పాలేటీ. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు

వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

వడ్డే ఓబన్నకు ఘన నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు :ఆంధ్రప్రదేశ్ వడ్డెర వత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో మహాత్మ జ్యోతిరావు పూలే బొమ్మ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 179వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వడ్డెర వత్తిదాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజి దయాకర్ పాల్గొన్నారు. ముందుగా ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం దయాకర్ మాట్లాడుతూ భారతదేశానికి వ్యాపార నిమిత్తం వచ్చిన బ్రిటిష్ వారు భారతీయుల శ్రమ దోపిడీ, రైతుల పండించిన పంట దోపిడి చేస్తూ సంపదంతా తమ దేశాలకు దోచుకొని వెళుతున్న తరుణంలో బ్రిటిష్ వారును మన దేశం వదిలి వెళ్లిపోవాలని భారతీయులు బ్రిటిష్ వారిపై జరిపిన స్వాతంత్ర సమరంలో వడ్డే ఓబన్న కర్నూలు జిల్లా రేనాటి ప్రాంతంలో భీకర యుద్ధం చేసి 1846 అక్టోబర్ 6న జగన్నాధ కొండ పై బ్రిటిష్ వారి తోటాలకు వడ్డే ఓభన్న వీర మరణం పొందాడన్నారు. నేటి తరానికి ఓబన్న పేరు ప్రఖ్యాతిలను, త్యాగాలను నేటితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వడ్డెరులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. డిమాండ్ చేశారు. రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి మునిస్వామి, జిల్లా కార్యదర్శి బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులు బెల్లంకొండ వెంకయ్య జిల్లా నాయకులు బత్తల కష్ణయ్య, గుంజి శ్రీకాంత్ ,అచ్చి తిరుపాలు, బత్తుల వెంకటయ్య, బత్తల శ్రీనివాసులు, రాపూరు వెంకయ్య, అంకయ్య పాల్గొన్నారు.

లేళ్ల అప్పిరెడ్డి జన్మదిన వేడుకలు

కందుకూరులో..

ప్రజాశక్తి - ఉలవపాడు :ఎంఎల్‌సి లేళ్ల అప్పిరెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన ఉలవపాడు లో ఘనంగా నిర్వహించారు.శ్రీ సాయి పాఠశాలలో కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో అప్పిరెడ్డికి గజ మాలతో ఆహ్వానం పలికి శ్రీవారి వస్త్రంతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఉన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు :ఎంఎల్‌ఎ లెళ్ళ అప్పిరెడ్డి జన్మదిన సందర్భంగా గజమాలతో ఆహ్వానం పలికి సత్కరించారు. అనంతరం అనంతరం కేక్ కట్ చేసి మాజీ శాసనసభ్యులు , కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, గణేశం గంగిరెడ్డి, కేశవరపు జాలీ రెడ్డి,వేలీచర్ల ధన కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సమస్యలపై అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పురపాలకసంఘం కార్యాలయములో సోమవరం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల,డయల్ యువర్ కమీషనరు కార్యక్రమంలో 7 ఆర్జీలు వచ్చినట్లు మునిసిపల్ కమీషనరు కె. అనూష తెలిపారు. ఈ కార్యక్రమ ములో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు.ప్రజా పిర్యాదుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమీషనరు కె. అనూష పట్టణ ప్రజలకు సూచించారు. ఫిర్యాదులకు 9177700267 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

కావలి మున్సిపాలిటీకి 'స్వచ్ఛ అవార్డు'

ప్రజాశక్తి-కావలి : 2025 స్వచ్ఛాంద్ర అవార్డ్సులో భాగంగా జిల్లాలో స్వచ్ఛ మున్సిపాలిటీగా కావలి పురపాలక సంఘం ఎంపికైంది. సోమవారం కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ అండ్ కావలి నియోజకవర్గ ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చేతుల మీదుగా కమిషనర్ జె. శ్రావణ్ కుమార్ స్వచ్ఛ అవార్డు స్వీకరించారు. కావలి పురపాలక స్వచ్ఛ వారియర్స్‌గా (పారిశుద్ధ్య కార్మికులు) మద్దాలి భూపతి అండ్ గుంజి అంకయ్య అవార్డులు పొందారు. సదరు కార్యక్రమంలో ఎమ్‌డి బషీర్, డి.వి. నాగేశ్వరావు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

కరటంపాడు పంచాయతీకి 'స్వచ్ఛ అవార్డు'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలం కరటంపాడు గ్రామ పంచాయతీ సెక్రెటరీ షేక్ షఫీ సోమవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ద్వారా స్వచ్ఛ అవార్డును అందుకున్నారు. గ్రామంలోని అన్ని విభాగాలలో ప్రథమంగా నిలిచిన కరటంపాడు గ్రామానికి అవార్డ్ రావడంపై గ్రామ సర్పంచ్, పాలకవర్గం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పంచాయతీ సెక్రెటరీ, వారి సిబ్బందికి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

బూదవాడ పంచాయతీకి 'స్వచ్ఛ అవార్డు'

ప్రజాశక్తి-మర్రిపాడు : పారిశుద్ధ్య నిర్వహణలో బూదవాడ గ్రామ పంచాయతీ ఆదర్శనీయంగా నిలిచి జిల్లాస్థాయి స్వచ్ఛ అవార్డుకు ఎంపికైంది. సోమవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ మందాల హరిబాబు, కార్యదర్శి వెంగలరెడ్డి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ ప్రదేశాల్లో శుభ్రత ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాల్లో కృషి ఫలితంగా అవార్డు అందుకున్నామని వారు తెలిపారు.

భ్రూణ హత్యలను నివారించాలి

ప్రజాశక్తి-కావలి : సమాజంలో భ్రూణ హత్యలు నివారించి, ఆడ, మగ శిశువుల మధ్య వివక్షతను విడనాడాలని కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.సన్నీవంశీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు ఆర్‌డిఒ ఛాంబర్లో లింగ నిర్ధారణ నిషేధిత చట్టం కావలి డివిజన్ సలహా కమిటీ జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆర్‌డిఒ మాట్లాడుతూ "బేటీబచావ్ – బేటీ పడావో" ఆడపిల్లలను చదివిద్దాం రక్షిద్దాం దాని కోసం సమాజంలోని అందరూ కృషి చేయాలని తెలియపరిచారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఒ.డాక్టర్ ప్రతిభ, సిడిపిఒ సౌజన్య, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అనూష, రెండవ పట్టణ ఎస్.ఐ.భాషా, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కావలి : అకాలమరణం పొందిన తమ మిత్రుడు నాగరాజు జయంతి సందర్భంగా అతని మిత్రబృందం గత 5 సంవత్సరాలుగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని కావలి రెడ్‌క్రాస్ వైస్‌ఛైర్మన్ కె.హరినారపరెడ్డి పేర్కొన్నారు. సోమవారం రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హరినారప రెడ్డి మాట్లాడుతూ రక్తదాతలు అందరికీ ఆదర్శనీయమన్నారు. ఈ శిబిరంలో 27మంది రక్తదానం చేయగా, రక్తదాతలను సమీకరించిన జి.సాయిగౌతమ్, బాలాజీలను రెడ్‌క్రాస్ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం రెడ్‌క్రాస్ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి మండలంలోని నడింపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌ఎమ్‌సి, ఎస్.టి, ఎస్.సి. సామాజిక వర్గానికి చెందిన వారి పిల్లల విద్యాభివృద్ధి ఏకరూప దుస్తుల కోసం (డ్రెస్) గుడ్డను సరఫరా చేసింది. కాని వీటిని కుట్టించడానికి వీరి ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేవు. నడింపల్లి గ్రామానికి చెందిన వ్యాపార సోదరులు చిన్నా రామాంజనేయులు, చిన్నా కొండలరావు స్పందించి, ఏకరూపదుస్తులు కుట్టడానికి అవసరం అయిన రూ.12వేలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు సుధాకర్, పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సొంత ఊరిని మర్చిపోకుండా పాఠశాల విద్యార్థులకు సాయం చేయడం అభినందనీయమని కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీను కృష్ణ, బాబి మధుసూదన్ రావు, గ్రామపెద్దలు వెంకయ్య, నాగూర్, నరేష్, ధను, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : దైవసేవకులకు, నిరుపేదలకు అండగా నిలుస్తున్న పీటర్ పాల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, అధినేత దేవరకొండ సుధీర్ బాబు తన కుమారుడు ప్రీతమ్ పాల్, మేనల్లుడు రాహుల్ పాల్ ల జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం పీటర్ పాల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 500మంది దైవ సేవకులకు, పేదలకు అన్నదానం, వస్త్రదానం, బహుమతులను అందించారు. పట్టణంలోని వెంగళరావు నగర్‌లోని పీటర్ పాల్ మినిస్ట్రీస్ చర్చి ప్రాంగణంలో ప్రార్థనలతో, స్తుతి గీతాలతో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ తన కుమారుడు, మేనల్లుడు పేరిట పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా నుండి పీటర్ పాల్ మినిస్ట్రీస్ తరఫున నిరుపేదలకు సహాయం అందిస్తున్నామన్నారు. అనంతరం పీటర్ పాల్ మినిస్ట్రీస్ కుటుంబ సభ్యులందరికీ ప్రేమ విందు (భోజనం) ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు మినిస్ట్రీస్ కన్వీనర్ (ట్రాక్టర్ పాస్టర్ పీటర్ పాల్, కోఆర్డినేటర్ అడ్వకేట్ శివప్రసాద్ రెడ్డి, గిరిసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు దావీదు, జిల్లా కన్వీనర్ పెంచలయ్య, టిడిపి 19వ వార్డు ఇంచార్జ్ ఏగూరి సంధ్యారాణి, ఏగూరి జగన్, 18వ వార్డు ఇంచార్జ్ శానం హరి, కర్ర 18 వ వార్డు టిడిపి నాయకులు 19వ వార్డు టిడిపి నాయకులు వైసీపీ నాయకులు కలికి రాజేంద్రప్రసాద్ టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ సయ్యద్ మస్తాన్ దైవ సేవకులు పేదలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడికార్డులు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక రిటైర్డ్ ఉపాధ్యాయులు కటారు వెంకటరత్నం 60మంది విద్యార్థులకు ఐడికార్డు, టై సొంత నిధులతో అందజేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి సుబ్బారెడ్డి ఉపాధ్యాయుని ప్రశంసతోపాటు ప్రశంసాపత్రాలతో కలిసి రత్నం ఐడి కార్డులు, టై విద్యార్థులకు అందజేశారు. రత్నం ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఇదేవిధంగా ఐడి కార్డులు అందజేయడంపై ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వడ్డే ఓబన్నకు నివాళులు

ప్రజాశక్తి-ఉదయగిరి : తొలితరం స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డెర ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న 179వ వర్ధంతి పురస్కరించుకుని మండల పరిధిలోని కుర్రపల్లి బీసీ కాలనీలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం జిల్లా కమిటీ సభ్యులు బత్తల నాగరాజు పలువురు మాట్లాడుతూ తొలినాళ్లలో భారత స్వాతంత్య్ర ఉద్యమంలో సైరా నరసింహారెడ్డికి సైన్యాధ్యక్షుడుగా పనిచేసి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వడ్డే ఓబన్న ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వడ్డెర జాతి ఘన కీర్తిని, ఐక్యతను యావత్ సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో వడ్డెర్లపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, వడ్డెరలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, చదువుకున్న వడ్డెర బిడ్డలకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, క్వారీలు వడ్డెరలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొంతమంది వడ్డెర బిడ్డలకు పేద ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు తిరుపతి నాగరాజు, కూర్పు పెంచలరాజు, తమ్మిశెట్టి రమణయ్య, తిరుపతి చిన్న రమణయ్య, వడ్డెర బంధుమిత్రులు వల్లెపు రమణయ్య, బత్తల ప్రసాద్, దేవండ్ల లచ్చమ్మ, వల్లె కామాక్షమ్మ వల్లెపు అంకమ్మ బత్తల ఆదిలక్ష్మమ్మ పాల్గొన్నారు.

రైతు కష్టంకు.. తీవ్రనష్టం..!

- ఆలస్యంగా స్పందించిన ప్రభుత్వం
- 64 కేంద్రాల్లో..1,243 టన్నులు కొనుగోలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పన కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఆలస్యం కావడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది..అన్నదాత సుఖీభవ, పిఎంకిసాన్ పథకం, ఈ-పంట, పెట్టుబడి రాయితీ, పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ, వరి, ఇతర విత్తన పంపిణీ పేరుతో అనేక పథకాలు అమలు చేస్తుంది.. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతోంది...ప్రస్తుత ఖరీఫ్. రెండో పంట 3లక్షల ఎకరాలకు సాగుచేసినట్లు అనధికార లెక్కలు చెబుతున్నాయి. రైతులు ఈ -క్రాప్ కింద 1.98 లక్షల ఎకరాలు నమోదు చేసుకున్నారు..ఈ సీజన్‌లో . సుమారు 10 లక్షల పుట్లు దిగుబడి వస్తుందని అంచనా. ఇప్పటికే 70 శాతల కొలతలు పూర్తి చేశారు..కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రత్యేక చొరవ తీసుకొని 64 కేంద్రాలు ఏర్పాటు చేయించారు. ఇప్పటి వరకు కేవలం 1243 టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తుంది. జిల్లాలో ప్రస్తుతం లేట్ ఖరీఫ్ సాగు పూర్తి చేశారు.. తొలి రబీలో రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసింది. అందుకోసం గత సీజన్‌లో 270 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. రెండో పంట కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదు. అసెంబ్లీలో ఎంఎల్ఎలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గిట్టుబాటు ధర విషయంలో గట్టిగా మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా ఇక్కడ పరిస్థితిని మంత్రులు, ఎంఎల్ఎతోపాటు రైతులు, రైతు సంఘాలతో చర్చించారు. ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పరిస్థితుల్లో వారం రోజల క్రితం తొలిత 54 కేంద్రాలు అటు తరువా మరో పది కేంద్రాలు పెంచి ప్రస్తుతం జిల్లాలో 64 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఇప్పటికే జిల్లాలోని 70 శాతం వరికోతలు ముగిశాయి. తక్కువ ధరలకే దళారులు, మిల్లర్లకు రైతులు అమ్ముకున్నారు.

రైతు కష్టం తీవ్ర నష్టం..!

ప్రస్తుత ఖరీఫ్‌లో 3 లక్షల ఎకరాలు సాగుచేశారని సమాచారం. ప్రధానంగా కెఎన్ఎం 1638, కెఎన్ఎం 733, 1010 రకాలు సాగుచేశారు. సాగు ఖర్చులు పెరిగా రైతులు ఎన్నో కష్టాలతో సాగు చేశారు. నెల రోజుల క్రితమే కొనుగోళ్ల ప్రారంభమయ్యాయి. 2024-25 లో లేట్ ఖరీఫ్ కింద పుట్టి ధర రూ.19,750గా నిర్ణయించిన రేటునే అమలుచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కింద రూ.19,750 నిర్ణయించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఆలస్యం కావడంతో ధళారులు, మిల్లర్లు పుట్టి రూ. 14 వేలకే కల్లాల్లో తీసుకున్నారు. ధర తగ్గించమే కాకుండా పుట్టికి 850 కేజీలు కాగా, వెయ్యి కేజీలు రైతుల నుంచి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. . వారం రోజుల క్రితం ప్రభుత్వం జిల్లా వ్యాపితంగా 64 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. సోమవారం సాయంత్రం ఉన్న సమాచారం మేరకు కేవలం 1243 టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేసినట్లు సివిల్ సప్లయ్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ-క్రాప్‌కింద 1.98 ఎకరాలు మాత్రమే నమోదు చేసుకున్నారు. వీరి నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు చెబుతున్నారు.

ఇవే కొనుగోలు కేంద్రాలు..!

ప్రభుత్వం 64 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. వరి కొతలు ప్రారంభం కాని చోట ఈ కేంద్రాలు పెట్టారు. అక్కడ రైతుల ధాన్యం అమ్ముకోవచ్చునని అధికారులు చెబుతున్నారు. నేరుగా రైతు ఖాతాల్లో నగదు పడుతుందని తెలిపారు. కేంద్రాల్లో సిబ్బంది నియమించారు. ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురావాలని చెబుతున్నారు. జిల్లాలోని 38 మండలాల్లో కేంద్రాలు వివరాలు ఇలా ఉన్నాయి. ఇందుకూరుపేటలో 2, టిపి గూడూరులో 2, ముత్తుకూరులో 2, ఆత్మకూరులో 3, ఎఎస్‌పేటలో 2, అనంత సాగరంలో1, నెల్లూరులో2, వెంకటాచలం లో 1, పొదలకూరులో 2, చేజర్లలో 3, కలువాయి 2, మనుబోలు 1, కావలి 2, బోగోలు 1, కలిగిరి –, కొండాపురం 1, జలదంకి 1, అల్లూరు3, దగదర్తి 2, సంగం 1, కోవూరు 1 కొడవలూరు 4, విడవలూరు 4, మర్రిపాడు 1, ఎస్ఆర్ పురం 1, వింజమూరు 1 కేంద్రాలు ఏర్పాటు చేశారు. పిఎసిఎస్ కేంద్రాల్లో రైతుల తమ ధాన్యాన్ని అమ్ముకోవచ్చునని సివిల్ సప్లయ్ అధికారులు చెబుతున్నారు.

వైసిపిలో విభేదాలున్నట్లు దుష్ప్రచారం

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-కావలి : మాజీ ఎంఎల్ఎలు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఇద్దరు ఒకటేనని, కలసి పని చేస్తున్నారని, కొందరు పెయిడ్ ఆర్టికల్స్‌తో వైసిపిలో విభేదాలు ఉన్నట్లు దుష్ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదని కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అనుచరులు వైసిపి సీనియర్ నాయకులు అనంత బాలకృష్ణం రాజు, గోసల గోపాల్ రెడ్డి, పాలవల్లి పద్మనాభరెడ్డిలు స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్"లో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి వద్ద జీతాలు తీసుకుంటూ కొందరు పెయిడ్ ఆర్టికల్స్ రాసి, విష్ణువర్ధన్ రెడ్డికి జగన్‌మోహన్ రెడ్డి పదవి ఇచ్చి ప్రతాప్ కుమార్ రెడ్డిని పక్కన పెట్టినట్లు, విష్ణువర్ధన్ రెడ్డికి, ప్రతాప్ కుమార్ రెడ్డికి మాటలు లేనట్లు అసత్య కథనాలు వేశారన్నారు. ఇలాంటి తప్పుడుకథనాలు రాయించడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. వైసిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుకున్నాకే విష్ణువర్ధన్ రెడ్డిని వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించారని, అది ప్రతాప్ కుమార్ రెడ్డి కూడా తన అనుచరుల వద్ద ముందు రోజే విష్ణు అన్నకి పదవి తెలిపారన్నారు. కావలి వైసిపి ఇన్‌ఛార్జిగా ప్రతాప్‌కుమార్ రెడ్డే ఉంటారని, ఆయన నాయకత్వంలో తామందరం పనిచేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇలాంటి అసత్య కథనాలు మళ్లీ రాస్తే, తీవ్ర పరిణామాలు ఉంటాయని కూడా హెచ్చరించారు. అలానే విష్ణువర్ధన్ రెడ్డికి వైసిపి సెంట్రల్ కమిటీలో చోటు కల్పించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి అనుచరులు హనిఫ్, మాధవరావు, బాబు, బాలు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వార్డుల విభజన అస్తవ్యస్తం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో ఉన్న 20 వార్డులకు మరో 7 వార్డులు అదనంగా చేర్చే క్రమంలో అస్తవ్యస్తంగా చేశారని మండల అఖిలపక్ష నాయకులు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఈ విషయమై సోమవారం కమిషనర్ బాలకృష్ణను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వార్డులను విభజన టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యత తీసుకున్నారు. వాళ్ల చేసిన విభజన అంతా అస్తవ్యస్తంగా ఉంది సామాన్యులకు అర్థం కాని విధంగా సర్వే నెంబర్లుతో ఈ వార్డు విభజన చేశారన్నారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ పరిధిలో బుచ్చిరెడ్డిపాళెం రెవెన్యూతో పాటుగా ఇసుకపాలెం రెవెన్యూ కూడా కలిసి ఉంది. అయితే ఎక్కడ కూడా ఏ గ్రామం సర్వేనెంబర్ కూడా కనిపించలేదు. సర్వే నెంబర్లకు ఈశాన్యం ఉత్తరం, దక్షిణం అంటూ సామాన్యులకు అర్థం కాని విధంగా వార్డ్ విభజన చేశారని తెలిపారు. ఎక్కడైనా వార్డులో విభజన చేస్తున్న సమయంలో స్థానికంగా ఉన్న రాజకీయ పార్టీల వారిని పిలిచి ఏరియాల వారీగా ల్యాండ్ మార్కులను గుర్తు చేస్తూ సామాన్యులకు అర్థమయ్యే విధంగా వార్డు విభజన చేయడం జరుగుతుందన్నారు. పురందరపురం గ్రామంలో ఉన్న 1270 సర్వే నెంబర్ ను 8వ వార్డులో ఉన్నట్టుగా చూపించారన్నారు. ప్రభుత్వం వార్డులను క్లాక్ వైస్‌గా ఆర్డర్లో విభజించమని జిఒ ఉంది కానీ ఇక్కడ అధికారులు ముందు ఎనకాల అడ్డదిడ్డంగా ఇష్టానుసారంగా విభజన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో వారుచేసిన వార్డు విభజనలో ఓట్లు వందల్లో వస్తే కొన్ని వార్డుల్లో వేలల్లో ఉంటున్నాయని ఇది అసంబద్ధంగా ఉందన్నారు. అందువల్ల అధికారులు ఈ వార్డు విభజనలను సక్రమంగా చేయవలసిందిగా అఖిలపక్షం తరపున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్.షాహుల్, కాంగ్రెస్ పార్టీ నుండి వింజమూరు వెంకటేశ్వర్లు, సిపిఎం నుండి ముత్యాల గురునాథం, చల్లకొలుసు మల్లికార్జునరావు, పొతంశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'అధ్యయన యాత్ర'

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం అధ్యయన యాత్రలో భాగంగా సోమవారం ఆత్మకూరు నియోజకవర్గంలోని హసనాపురం, కావలి ఎడవల్లి గ్రామాల్లో యాత్ర కొనసాగింది. ఆ గ్రామంలోని చేనేత కార్మికులను రాష్ట్ర చేనేత కార్మిక సంఘం నాయకులు కలిసి వాళ్ళ కష్టాలను తెలుసుకొని చలించిపోయారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఒక రోజంతా ఇద్దరు కష్టపడితే రూ.400 కూడా కూలి రావడం లేదని, దానివల్ల వాళ్ల పిల్లలను చదివించడానికి సంసారానికి చాలా కష్టమైపోతుందన్నారు. ఇదే ఊర్లో బత్తూరు మాధవి అనే చేనేత కార్మికురాలికి భర్త చనిపోయి రెండు సంవత్సరాలు అయితే వితంతు పెన్షన్ రాలేదని ఆవేదన వ్యక్తం చేసిందని, ఆమె మాటకి రాష్ట్ర నాయకులు హామీనిచ్చారు. దానిమీద న్యాయ పోరాటం చేసి పెన్షన్ వచ్చేదానికి ప్రయత్నం చేస్తామని హామీనిచ్చారు. చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు. చేనేత కార్మికులకు మూడు సెంట్లు భూమిలో పక్క ఇల్లు, వర్క్‌షెడ్డు కట్టించవలసిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. వస్త్ర ఉత్పత్తులపై ఉన్న 11రకాల రిజర్వేషన్స్ అతన్ని కఠినంగా అమలుపరిచి చేనేత కార్మికుల హక్కులను కాపాడాలని, చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత కరెంటు డిమాండ్స్‌ను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పముజుల హరి, రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, జిల్లా చేనేత నాయకులు ఆకురాతి లక్ష్మీకాంతం, హసనాపురం చేనేత నాయకులు వెంకటేశ్వర్లు, చౌడయ్య, హరిబాబు, కలికిరి సునీల్, కలికిరి మనోహర్, తదితరులున్నారు.

రూ.2 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎస్ఎస్‌టి ఆర్గనైజేషన్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆత్మకూరు కౌన్సిలర్స్ జూన్‌లో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం క్లైమ్ చేసామని అది సెప్టెంబర్ నెలలో సెటిల్మెంట్ అయినది. ఆత్మకూరు సిఎఫ్ఎల్, చేసిన క్లెయిమ్ మండలంలోని మహిమలూరు ఎపిజిబి బ్యాంక్ మేనేజర్ .ఫిరోజ్ కుమార్ ఆత్మకూరు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సమక్షంలో సోమవారం కౌన్సిలర్స్ టి.రాజేష్ కుమార్, డి.విజయ్ కుమార్, కె.పెంచలస్వామి ఆ సంబంధిత కుటుంబ సభ్యులైన పనగంటి శ్రీనివాసులకు రూ.2లక్షల చెక్కును అందజేశారు. తమకు ఆ కుటుంబానికి సహాయం చేసే అవకాశం ఇచ్చిన ఎస్ఎస్‌టి సంస్థ యాజమాన్యానికి, మహిమలూరు బ్యాంకు మేనేజర్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

కలెక్టర్‌ను కలిసిన కావలి ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కావలి : నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఎంఎల్ఎ కోరారు.

ఫ్యాప్టో ధర్నా విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-మర్రిపాడు : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని మండలంలోని పలు ఉన్నత పాఠశాలలలో ఉపాధ్యాయులను ఫ్యాప్టో నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చి 16నెలలు గడచినా ఏ ఒక్క హామీ పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు. పలు సమస్యలుపై తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి.విజయ భాస్కర్ రెడ్డి, కె సుధాకర్, బి వెంకటేశ్వర్లు, కె పెంచలయ్య, పి నాగరాజు, ఈ శ్రీనివాసులు, నరసింహులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెచ్ఎం ఖాదర్ బాషాకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని దాసరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొగల్ ఖాదర్‌బాషా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికై ఆదివారం నెల్లూరు టౌన్ హాల్లో సన్మానించబడడం హర్షణీయమని ఎపిటిఎఫ్ నాయకులు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇందుకూరు ప్రభాకర్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారు జిల్లాలో అంకితభావంతో వృత్తి బాధ్యతలు నిర్వర్తిస్తున్న 23మంది ఉపాధ్యాయులను జిల్లా స్థాయిలో ఎంపిక చేసి సన్మానించారు. వారిలో ఉదయగిరి ప్రాంతం నుంచి దాసరిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంపికవడంపై వారు హర్షం వ్యక్త చేశామన్నారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ జిల్లా నాయకులు సిహెచ్ హజరత్, ఎమ్‌డి ఖాజా అవార్డు గ్రహీతను శాలువాతో సత్కరించి అభినందించగా అలాగే ఏపీటీఎఫ్ మండల నాయకులు షబ్బీర్, రామకృష్ణ, వెంగ్రావు, రజాఖ్ అలీ కూడా హెచ్ఎం ఖాదర్ బాషాకు అభినందనలు తెలిపారు.

విభజనతో అభివృద్ధి జరగదు..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చిన్నమాచనూరు పంచాయతీని మూడు పంచాయతీలుగా విభజించాలనే ప్రయత్నాలు స్థానిక ప్రజల్లో ఆందోళనకు దారితీశాయి. ఆరు గ్రామాలు కలసి ఒకే పంచాయతీగా ఉన్న పంచాయతీని కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం విభజించాలనే యత్నం జరుగుతోందని గ్రామస్తులు ఆరోపించారు. ఈ విషయంపై గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అన్నదమ్ముల్లా కలిసి జీవిస్తున్న తమకు ఇలాంటి విభజన అవసరం లేదని, పంచాయతీని విడగొడితే ప్రజల మధ్య విభేదాలు తలెత్తే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న చిన్నమాచనూరు పంచాయతీనే కొనసాగించాలని, రాజకీయ కారణాల కోసం ప్రజల మధ్య చిచ్చు పెట్టే చర్యలను ఆపాలని కలెక్టర్‌ను కోరారు. పంచాయతీ విభజన జరిగితే ప్రజల్లో ఐక్యత దెబ్బతింటుందని, గ్రామాభివద్ధి వెనుకబడి పోతుందని గ్రామస్థులు తెలిపార. ఈ అంశంపై సంబంధిత అధికారులతో విచారణ జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని గ్రామస్తులకు కలెక్టర్ హామీ ఇచ్చారు.

కరెంటు లైన్ వేయాలి

ప్రజాశక్తి-కావలి

కావలిపట్టణం ముసునూరు వినాయక కాలనీకి కరెంటు ఏర్పాటు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ వినాయక కాలనీ ఏర్పడి సుమారు 10 సంవత్సరాలైందని, అందరూ నిరుపేదలని ఈ కాలనీకి కరెంటు లేదని అక్కడ నివాసం ఉంటున్న వారు కొంతమంది చాలా దూరం నుండి కర్రలపై వైర్లు లాక్కొని వెలిగించుకుంటున్నారని మీరు ప్రతినెలా బిల్లులు కడుతున్నారని అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు కరెంటు ఆఫీసు చుట్టూ తిరిగినప్పటికీ కరెంటు సమస్య పరిష్కారం కాలేదన్నారు. దానివల్ల అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు రాత్రి వేళల్లో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అంతేకాకుండా వర్షాలు కురిసినప్పుడు గాలులు వీచినపుడు కర్ర లు పడిపోయి వైర్లు కింద పడిపోవడంతో కాలనీ ప్రజలతో పాటు ఆ ప్రాంతంలో తిరిగే ప్రజలు ఈ వైర్ల వల్ల భయాందోళనకు గురవుతున్నారన్నారు. కరెంటు వసతి లేనందున ఇంకా కొంతమంది అక్కడ నివాసాలు లేకుండా బయట ప్రాంతాల్లో ఉంటున్నారన్నారు. సంబంధిత అధికారులు జోక్యం కల్పించుకొని ఆ కాలనీకి కరెంటు స్తంభాలు, లైను వేసి ప్రజలు ఇబ్బందులను తీర్చాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన చేపడుతామని తెలిపారు. కార్యక్రమం లో సిపిఎం నాయకులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, ఎస్‌కె.షాబీర, సుబ్బయ్య, ప్రజలు పాల్గొన్నారు.

'బార్' నిర్మాణం ఆపాలని వినతి

ప్రజాశక్తి-కావలి

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న శారద

కావలి ట్రంక్‌రోడ్డులో పుల్లారెడ్డి నగర్ నివాసాలకు చేరువలో శ్రీ సత్య నారాయణస్వామి ఆలయం వద్ద అనేక విద్యాసంస్థలకు సమీపంలో 'రేకుల షెడ్డు నిర్మాణానికి' అన్నట్లు దొంగ సర్టిఫికెట్‌ను ఫ్లెక్సీగా తగిలించి, 'బార్ అండ్ రెస్టారెంట్' ఏర్పాటుకై ఒక విశాల భవనాన్ని నిర్మిస్తున్నారని, దానిని తక్షణమే ఆపేయాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ కన్వీనర్ చాకలకొండ శారద డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం కావలి ఆర్.డి.ఒ. కార్యాలయంలో ఆర్.డి.ఒ. ఎం.సన్నీ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పుల్లారెడ్డి నగర్ వాసులు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో, సత్యనారాయణ స్వామి ఆలయం పూజారి, ఇతర కమిటీ సభ్యులు కావలి ఉమెన్ ఫోర్స్ ఇతర నేతలు పలుసార్లు "నిరసన కార్యక్రమాలు నిర్వహించారన్నారు. నెల్లూరు జిల్లా కలెక్టర్‌ను 'ప్రజాసమస్యల పరిష్కార వేదిక'లో కలిసి బార్ అండ్ రెస్టారెంట్‌ను ఆపెయ్యాలని మొరపెట్టుకున్నారన్నారు. ఇటీవల ఆ భవన నిర్మాణ యాజమాన్యం కావలి, మున్సిపాలిటీ నుండి 'రేకుల షెడ్డు నిర్మాణానికి అన్నట్లు అనుమతి దొడ్డిదారిలో తెచ్చుకుని, ఫ్లెక్స్ 'తగిలించి, బార్ నిర్మాణాన్ని కొనసాగించడాన్ని కావలి ఉమెన్ ఫోర్స్ తీవ్రంగా ఖండిస్తూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కావలి ఆర్‌డిఒను కలసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న' బార్ అండ్ రెస్టారెంట్‌ను ఆపేయాలని డిమాండ్ చేస్తూ విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఆర్‌డిఒ ఉన్నతాధికారులతో మాట్లాడి, బార్ అండ్ రెస్టారెంట్ నిర్మాణాన్ని తక్షణం ఆపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి, హోమ్ మినిష్టర్ కి కూడా వినతి పత్రాలు పంపడానికి కావలి ఉమెన్ ఫోర్స్ వెనకాడదని తెలియజేశారు. కావలిని 'కాపు కాచేందుకే' వచ్చిన శాసనసభ్యులు దగుమాటి.వెంకట కృష్ణారెడ్డి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి, ఈ బార్ అండ్ రెస్టారెంట్ నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదిక మీద ఆపేయించే తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

In the Court of the Principal District Judge : Nellore.

I.A.No. 615 / 2025

A.S.No. / 2025

Korrapati Muralidhara Rao - Petitioner / Appellant

Vs

1. Boggavarapu Srinivasulu and 9 others - Respondents / Respondents

Notice

To,

R5. Korrapati Manohar, S/o Late **Kondapa Naidu,** resident of Kamma Palem, Musunuru, Kavali Mandal, Nellore District.

R9. Korrapati Maheswara Rao, S/o Late **China Kondapa Naidu,** resident of Viento 701B, Lodha Golf Links, Pallava City, Nilje Garu, Maharastra-400709.

R10. Korrapati Madhava Rao, S/o Late **China Kondapa Naidu,** resident of Kamma Palem, Musunuru Village, Kavali Mandal, Nellore District.

పై నెంబరున పిటిషనరు / అప్పిలెంటు అప్పీలు దాఖలు చేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే16-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వి.జయరామారావు, బి.ఎ., బి.ఎల్., పిటిషనరు / అప్పిలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

నోటీసు

ఒంగోలు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

IA No : 510/2022

IN

OS No : 3/2022

Palathoti Sandhya Rani & other's ...పిటిషనర్లు

వర్సెస్

Madda Vijaya Lakshmi & others ... రెస్పాండెంట్లు

To

R12) Madda Ravi Kanth S/O venkateswarlu

R13) Madda Krishna Chaitanya S/O venkateswarlu

Both are R/O DNO 10-13-38/A Trunk Road Kavali Town Nellore District

పిటిషనర్లు (వాదులు)దాఖలు చేసిన బాగా పంపిణీ దావా లో మిమ్ములను చేర్పించమని పిటిషన్ దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ 22-10-2025 కు వాయిదా వేశినారు కనుక సదరు వాయిదా రోజున ఉదయం గం :10.30 నిమిషాలకి పైకోర్టులో స్వయంగా గాని అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయవలెయును లేని యెడల మీపరోక్షముందు తీర్మానించబడని తెలియ జేయడమైనది

// కోర్టు వారి అనుమతిన //

వాయిదా తేదీ : 22-10-2025

ఇట్లు
M. అజయ్ బాబు
G. రామ మూర్తి
పిటిషనర్ తరపు న్యాయవాదులు
ఒంగోలు

పాస్ పోర్టు పోయినది

సునీల రెడ్డి చిన్నపరెడ్డి, భర్త సి.మహేష్ చంద్ర కుమార్ రెడ్డి, ప్రస్తుత నివాసం హెచ్.నెం.301, శ్రీవిరెసిడెన్సీ, 4వ వీధి, హరనాథ పురం, నెల్లూరు- 524003, అను నేను. నాకు సంబంధించిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.**T9954160 తే19-12-2019** దిన హైదరాబాద్ వారు జారీ చేయబడి **18-12-2029** వరకు చెల్లుబాటు అయ్యేది. **తే15-09-2025** దిన హరనాథపురం నుండి అపోలో హాస్పిటల్‌కు వెళ్ళి తిరిగి ఇంటికి ఆటోలో వస్తుండగా నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు ఎవ్వరికైనా దొరికినయెడల పై తెలిపిన అడ్రస్సుకు గానీ లేదా నా యొక్క సెల్: **89783 78101** తెలియజేయవలసినదిగా కోరడమైనది.

In the Court of the Principal District Judge : Nellore

E.P.No. 263 / 2024

O.S.No. 36 / 2013

Shaik Delhi Sulthan - D.H.R

Vs

1. Shaik Kalesha (Died)
2. Shaik Ramathunnisa
3. Shaik Basheera
4. Shaik Fakruddin
5. Shaik Rahimunnisa
6. Shaik Khadarunnissa @ Sharmila - JDRs

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జెడిఆర్స్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే22-10-2025** దిన **ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District - Gudur Registration District - Indukurpet Sub-Registry - Thotapalli Guduru Mandal - Kothapallem Village Panchayath - Survey No.105 - an extent of Ac. 2-00 cents out of Ac. 7-30 cents - wet land - **bounded by:- East :** Land belongs to Katta Chakradhara, **South :** Donka, **West :** Land belongs to Pasupuleti Radha Krishnaiah, **North:** Land belongs to Shaik Kalesha.

DHR Value Rs.16,00,000/-
Amina Value Rs.40,00,000/-
SRO Market Value (Old) Rs.16,00,000/-
SRO Market Value (New) Rs.16,00,000/-

ఆకుల వెంకటేశ్వర్లు, బి.ఎ., బి.ఎల్.,
డిక్రీహోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **83094 32080**

In The Court of The Principal Junior Civil Judge : Nellore

O.S.No. 762 / 2024

Andhra Pradesh Grameena Bank, Erstwhile Andhra Pragathi Grameena Bank, Haranadhapuram Branch, Nellore City Rep. by its **Branch Manager** - Plaintiff

Vs

1. Dharmabotla Audi Seshaiah
2. Dharmabotla Raghavendra Kumar - Defendants

Notice

D1. Dharmabotla Audi Seshaiah, S/o **Rama Raghavaiah,**
D2. Dharmabotla Raghavendra Kumar, S/o **Audi Seshaiah,**
D1, D2 are residing at Plot No.505, SRK Avenue, Vanamthopu, Nellore City, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే03-11-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

చుక్కా రమేష్, B.Com., B.L.,
షేక్ రూహి, M.Sc., L.L.B.,
యస్.సుధీర్, M.Sc., L.L.B.,
కె.హిమబిందు, M.B.A., L.L.B.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

మాలకొండయ్యకు నివాళులు

ప్రజాశక్తి-జలదంకి: పిడుగుపాటుకు మృతి చెందిన పశువుల కాపరి ధనరాశి మాల కొండయ్యకు తెలుగుదేశం ఉదయగిరి నియోజకవర్గం రైతు సంఘం నాయకులు పూనూరు భాస్కర్ రెడ్డి నివాళులు అర్పించారు. సోమవారం అన్నవరం అరుంధతి కాలనీలో జరిగిన మాలకొండయ్య అంత్యక్రియలకు హాజరై తన సంతాపాన్ని ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాలకొండయ్య అకాల మృతి పార్టీకి తీరలోటని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో అందరికీ చేదోడువాదోడుగా ఉంటూ పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేని వన్నారు. మాలకొండయ్య కుటుంబ పరిస్థితిని ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్లి సహాయ సహకారం అందజేస్తామని తెలిపారు. ఆయనవెంట బూత్ ఇంచార్జ్ శివ కోటయ్య తదితరులున్నారు.

పంచాయతీకి 'స్వచ్ఛ అవార్డు'

ప్రజాశక్తి-వింజమూరు: జిల్లాలోని గ్రామ పంచాయతీల స్వచ్ఛ అవార్డుల్లో భాగంగా వింజమూరు గ్రామప చాయతీకి స్వచ్ఛ అవార్డును వచ్చింది. సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో పంచాయతీల స్వచ్ఛ అవార్డును కలెక్టర్ హిమన్శు శుక్లా వింజమూరు పంచాయతీ కార్యదర్శి కె.రామారావు, సర్పంచ్ ఎన్.సుజనా వీరికి అందజేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్‌పి చైర్మన్ అరుణమ్మ, నుడా చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి, డిపిఒ శ్రీధర్ రెడ్డి, కావలి ఎంఎల్ఎ కృష్ణారెడ్డి ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు భరోసా

ప్రజాశక్తి-దగదర్తి: దగదర్తి – బుచ్చిరెడ్డిపాలెం పోయే రోడ్డు విస్తీర్ణంలో భాగంగా రోడ్డుకి ఇరువైపుల ఉన్న భూమిని గతంలో సేకరించారు. అయితే నష్టపరిహారం అందించలేదు. రైతుల తరపున నిలబడిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పమిడి రవికుమార్ చౌదరి పరిహార విషయం అధికారులతో మాట్లాడగా దానిపై స్పందించిన తహశీల్దార్ పి.కృష్ణ 2023లోనే నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రభుత్వం దగ్గర డబ్బు లేనందువల్ల పరిహారం అందించలేదని తెలిపారు.

కంపచెట్లు తొలగింపు

ప్రజాశక్తి-అల్లూరు: మండల పరిధిలోని క్రిస్టియన్‌పేట శ్మశాన వాటికలో సోమవారం అభిషేక్ మినిస్ట్రీ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సమూయేలు బాబు ము శ్మ పొదల తొలగింపు చర్యలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్మశానవాటికలో కనీసం బరియెల్ చేసేందుకు ఎంతో ఇబ్బంది ఉండడంతో కలత చెందాన్నారు. ఈ మేరకు శ్మశాన వాటికలో ఉన్న పొదలను స్థానిక క్రిస్టియన్ సోదరులు పాస్టర్లతో కలిసి జెసిబి సహాయంతో తొలగింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శ్మశాన వాటిక చుట్టూ ప్రహరి గోడతో సహా సుమారు రూ.20 లక్షలు సొంత నిధులతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం అన్నదానం చేపట్టారు.

మెప్మా సిబ్బందికి అవార్డు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డిపాలెం మెప్మా 4వ సమాఖ్యా భాజానగర్ లో బెస్ట్ గార్డెన్ కు అవార్డు వరించిన విషయం తెలిసిందే. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని తిక్కన భవన్లో సోమవారం కలెక్టర్ హిమాన్షు శుక్లా, కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి చేతులమీదుగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కుమారి లీలారాణి, ఐబి అంకయ్య, సిఒ నర్మదా, మహేంద్ర, ఆర్ పి షబ్బం, సమైఖ్యా అధ్యక్షురాలు గౌసియా అవార్డును అందు కున్నారు. ఈ సందర్భంగా మెప్మా సిబ్బందిని వారు అభినందించారు.

జలవనరుల గణన వేగవంతం

మాట్లాడుతున్న తహశీల్దార్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

జలవనరుల గణన వేగవంతం చేయాలను తహశీల్దార్ శివయ్య వీఆర్వోలను ఆదేశించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులకు పలు రెవెన్యూ అంశాలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ 7 వ చిన్న తరహా నీటి వనరుల గణన, సుయో మోటో కుల ధ్రువీకరణ, పిజిఆర్ఎస్, రీసర్వే, అన్నదాత సుఖీభవ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల గణాంకాధికారి రాంప్రసాద్ అందజేసిన 7 వ చిన్న తరహా నీటి వనరుల గణన, 2వ జలాశయాల గణన ప్రగతి నివేదికపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గణన చేయడంలో వీఆర్వోలు అలసత్వం చూపకుండా గణన ప్రక్రియ వేగవంతం చేసి, రానున్న 10 రోజులలో నూరుశాతం గణన పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత పర్యవేక్షకులు ఏఎస్ఒ, ఆర్. ఐ లను ఈ అంశమై రోజువారీ నివేదిక ఇవ్వాలని తెలిపారు. విధి నిర్వహణలో వీఆర్వోలు ప్రణాళికాబద్ధంగా ఉంటూ, తమకున్న పలు రకాల విధులను రోజూవారీగా తగు ప్రాధాన్యతా క్రమంలో నిర్దేశించుకుని, కొన్ని విధులను సమాంతరంగా నిర్వర్తిస్తూ ఒత్తిడి లేకుండా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్. కె కరీముల్లీసా, మండల గణాంకాధికారి రాంప్రసాద్, ఆర్ఐ యశ్వంత్, విఆర్ఒలు పాల్గొన్నారు.

సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని నరుకూరు సెంటర్ శుభం ఫంక్షన్ హాల్ లో ఈ నెల 11,12 తేదీలలో జరిగే సిఐటి యు జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని సిఐ టియు నగర కార్యదర్శి జి. నాగేశ్వరావు, మండల కార్యదర్శి మారుబోయిన రాజాలు పిలుపు నిచ్చారు. సోమవారం నరుకూరు సిఐటియు ఆఫీసులో వడుగుపాడు రైల్వే గూడ్స్ షెడ్ వర్కర్స్ మండల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నాగేశ్వరరావు, రాజాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్తుకూరు మండలం, కృష్ణపట్నం పోర్టు కంటైన టర్మినల్ తరలింపునకు వ్యతిరేకంగా ఆందోళన కొనసాగించిందన్నారు. పోర్టులో కార్మిక చట్టాలు అమలుకై ఉద్యమిస్తున్నదని, నెల్లూరు దామోదర సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం (జెన్కో) ప్రైవేటీకరణను అడ్డుకుందన్నారు. సమస్యల పరిష్కారాలను పురస్కరించుకొని నరుకూరులో జరిగే సిఐటియు 12వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. 11వ తేది మధ్యాహ్నం రెండు గంటలకు ర్యాలీ, బహిరంగ సభకు జిల్లావ్యాప్తంగా వేలాదిగా కార్మికులు తరలిరావాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వడుగుపాడు రైల్వే గూడ్స్ ముఠా వర్కర్స్ వేగూరు శంకరయ్య, అన్నాబత్తిన సీనయ్య, నాసిన హరీష్, అన్నం పరశురామయ్య, కుడుముల మధు, ఉడా రమణయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు అన్నం పుట్టయ్య, గుడ్ షెడ్డు ముఠావర్కర్స్ పాల్గొన్నారు.

విఎస్‌యు విద్యార్థికి అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-నెల్లూరు

విక్రమసింహపురి విశ్వవిద్యాలయం (వి.ఎస్.యూ), నెల్లూరు బయోటెక్నాలజీ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్ ఎం. పృథ్విరాజ్ సామాజిక సేవలో చేసిన విశిష్ట కృషికి గాను ఎన్ ఎస్ ఎస్ జాతీయ ఉత్తమ వాలంటీర్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును ఇవాళ న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఆయనకు ప్రదానం చేశారు. ఈ వేడుకలో కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడాశాఖ ఉన్నతాధికారులు, వివిధ రాష్ట్రాల ఎన్ ఎస్ ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అవార్డు ప్రదానం చేస్తున్న దృశ్యం

వి.ఎస్.యూ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, "మా విశ్వవిద్యాలయానికి ఇది గర్వకారణం. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవలో అంకితభావాన్ని చూపడం విశేషం. పృథ్విరాజ్ సాధించిన ఈ జాతీయ అవార్డు ఇతర యువతకు ప్రేరణగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. వి.ఎస్.యూ రిజిస్ట్రార్ డా. కే. సునీత మాట్లాడుతూ, 'పృథ్విరాజ్ సాధించిన ఈ జాతీయ స్థాయి గౌరవం వి.ఎస్.యూ ప్రతిష్టను పెంచింది. విద్యార్థులు విద్యా ప్రగతితో పాటు సామాజిక బాధ్యతల పట్ల చూపుతున్న నిబద్ధత విశ్వవిద్యాలయానికి గర్వకారణం.కాలేజీ ప్రిన్సిపల్ డా. సిహెచ్. విజయ మాట్లాడుతూ, "మా కళాశాల విద్యార్థి జాతీయ స్థాయిలో యన్ ఎస్ ఎస్ ఉత్తమ వాలంటీర్ అవార్డును అందుకోవడం గర్వకారణం. ఈ విజయంతో మా కళాశాల ప్రతిష్ట మరింత పెరిగింది. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవలోనూ అగ్రగాములు కావాలని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాము" అని తెలిపారు.

జిఎస్‌టిపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: జిఎస్‌టి పై ఈనెల 8వ తేదీన అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు, ఆంధ్ర చాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ చైర్మన్ వై.రంగయ్య నాయుడు తెలిపారు.స్థానిక జర్నలిస్టు భవన్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముత్తుకూరు రోడ్డు పిఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఈ సదస్సు నాలుగు గంటలకు ప్రారంభం కానుందని తెలిపారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అనే పేరుతో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వ్యాపార సంఘాల నాయకులు, వ్యాపారవేత్తలు సదస్సుకు హాజరై జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ముఖ్యఅతిథిగా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రత్యేక అతిథులుగా కలెక్టర్, గౌరవ అతిథులుగా జీఎస్టీ జాయింట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఆ కామర్స్ సభ్యులు రమేష్ బాబు, బాల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'కార్డన్ సెర్చ్'

ప్రజాశక్తి-నెల్లూరు: వేదాయపాలెం పోలీసు స్టేషన్ పరిధిలోని బుజబుజ నెల్లూరు ప్రాంతంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఎస్పి డాక్టర్ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి, జిల్లాలో అసాంఘీకకార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగావేదాయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని బుజబుజనెల్లూరు ప్రాంతంలోని నాగమ్మ కాలనీ ప్రాంతం లో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అడిషినల్ ఎస్పి సిహెచ్ సౌజన్య నగర డిఎస్పి పి.సింధుప్రియ సూచనల మేరకు వేదాయపాళెం పోలీసు స్టేషన్ సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐలు, సిబ్బంది , స్పెషల్ పార్టీ సిబ్బందితో మొత్తం 74 మందితో ఈ కార్యక్రమం నిర్వహించారు. నాగమ్మ కాలనీ ప్రాంతంలోని ప్రతి ఇంటిని సందర్శించి తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని 13 బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురు రౌడీ షీటర్లు, 13 మంది అనుమానితులను తనిఖీ చేసి, వారి వేలిముద్రలు సేకరించారు. నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టకు చేపట్టే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు.

చెత్తను తొలగించాలని వినతి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల పరిధిలోని పీర్ల మాన్యం సమీపంలో ఓ లేఅవుట్ లో గహాలు నిర్మించుకొని కాపురం ఉంటున్న ప్రదేశం దగ్గరలో చెత్తాచెదారాన్ని వేస్తున్నారని వాటిని తొలగించాలని సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా కలెక్టర్‌ను అక్కడ నివాసం ఉంటున్న షేక్ హసీనా, మరికొందరు వ్యక్తులు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎఎస్‌పేట గ్రామపంచాయతీలోని వీధులలోని చెత్తాచెదారాలను, గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు పీర్లమాన్యం సమీపంలో ట్రాక్టర్ల ద్వారా అధిక మొత్తంలో చెత్తాచెదారాన్ని వేస్తున్నారన్నారు.

పాడి రైతులకు నీరందించండి..

ప్రజాశక్తి-బిట్రగుంట: గొల్లపాలెంలో ఉన్న పాడి రైతులకు చేతి బోరు మరమ్మతులు చేసి నీటిని అందించాలని బోగోలు పంచాయతీ మాజీ సర్పంచ్, సీనియర్ టిడిపి నాయకులు ప్యాటిక్ పేర్కొన్నారు. గ్రీవెన్స్ డే సందర్భంగా బోగోలు పంచాయతీ గొల్లపాలెంలో ఉన్న చేతి బోరు పనిచేయడం లేదని, స్థానిక టిడిపి నాయకులు దేవరాల తిరుపతి, మాజీ బోగోలు పంచాయతీ సర్పంచ్ ప్యాటిక్ ఎంపిడిఒ సుబ్రహ్మణ్యంకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగోలు మేజర్ పంచాయతీ గొల్లపాలెంలో ఉన్న చేతిబోరు గత సంవత్సర కాలం నుండి పనిచేయడం లేదని, గొల్లపాలెంలో ఎక్కువ శాతం పాడి పరిశ్రమ రైతులు ఉన్నారని తెలిపారు., కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు మెతుకు వెంకట శేషయ్య, రవీంద్రబాబు, టిడిపి నాయకులు ఉన్నారు.

పార్కు ప్రారంభం

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :ప్రజల మానసిక ఉల్లాసానికి పార్కులు దోహదపడతాయని మంత్రి పి నారాయణ అన్నారు. 14వ డివిజన్లోని ఏసీ నగర్ లో రూ.25 లక్షలతో ఆధునికరించిన మాగుంట సుబ్బరామిరెడ్డి మున్సిపల్ పార్కును మంత్రి ప్రారంభించారు. నగర పరిధిలోని 47 పార్కులను ఆధునీకరించినట్లు తెలిపారు.ఆయన వెంట కమిషనర్ నందన్ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ప్రజలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు.ఏపీ హైకోర్టులోని సీనియర్ న్యాయవాది, మాజీ ఎపిఎస్ఆర్‌టిసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు పి.గోవిందరాజులను ఆత్మీయ పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులు అని తెలిపారు.

ఐద్వా రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి.

ప్రజాశక్తి-ముత్తుకూరు : ఈనెల 13నుంచి 15వ తేదీ వరకు ఐద్వా రాష్ట్ర మహాసభలను అనంతపురం జిల్లాలో నిర్వహిస్తున్నట్లు ఆసంఘం మండల కార్యదర్శి మన్నే పద్మమ్మ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పంటపాలెం గ్రామపంచాయతీ కోళ్ల మిట్ట గ్రామంలో మహిళా సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేశామన్నారు. రాష్ట్ర మహాసభలకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు శంకరమ్మ, చెంచమ్మ ,పోలమ్మ, మణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి భూముల రీ సర్వే

ప్రజాశక్తి-ముత్తుకూరు : గ్రామపంచాయతీలో సోమవారం నుంచి భూముల రీ సర్వే ప్రాజెక్టు ప్రారంభమవుతుందని తహశీల్దార్ స్వప్న తెలిపారు. మూడో విడతలో సర్వే చేస్తున్నామని పేర్కొన్నారు. సర్వే అధికారులు భూములు సర్వే చేస్తున్న సమయంలో రైతులు అందుబాటులో ఉండి తమ వద్ద ఉన్న భూమి యాజమాన్య హక్కు పత్రాలు, ఆధార్ జిరాక్స్ కాపీ పత్రాలను దగ్గర ఉంచుకోవాలని రైతులకు తెలియజేశారు.

విటపు బాలసుబ్రమణ్యంను కలిసిన పర్వతరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రాంజీనగర్ లో మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం నివాసంలో సోమవారం ఎంఎల్‌సి పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి విటపు బాలసుబ్రమణ్యంతో ప్రస్తుత రాజకీయ విషయాలు చర్చించారు.